# సోయిలేని కాంగ్రెస్‌ను బొందపెట్టాలి



జూలపల్లి : అబ్బాపూర్‌లో మాట్లాడుతున్న ధర్మపురి ఎమ్మెల్యే అభ్యర్థి కొప్పుల ఈశ్వర్

- అబద్ధాల గ్యారెంటీలు నమ్మి ఆగంకావద్దు
- గెలిచిన వెంటనే 20 వేల మందికి దళితబంధు
- ధర్మపురి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్
- అబ్బాపూర్, నిమ్మపల్లిలో ఎన్నికల ప్రచారం
- బీఆర్‌ఎస్‌లోకి భారీగా చేరికలు

జూలపల్లి, నవంబర్ 15: యాభై ఎండ్లు అధికారమిస్తే అభివృద్ధి చేసే సోయిలేని కాంగ్రెస్‌ను బొందపెట్టాలని ధర్మపురి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంత్రి కొప్పుల ఈశ్వర్ ఓటర్లకు పిలుపునిచ్చారు. ఇప్పుడు ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీలంటూ అబద్ధాల హామీలతో ముందుకు వస్తున్న ఆ పార్టీ నాయకుల మాటలు నమ్మి ఆగం కావద్దని, తొమ్మిదిన్నరేండ్ల బీఆర్‌ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధిని చూసి తనను ఆదరించాలని విజ్ఞప్తిచేశారు. మండలంలోని అబ్బాపూర్, నిమ్మపల్లిలో బుధవారం ఈశ్వర్ ఇంటింటా ఎన్నికల ప్రచారం చేశారు. మహిళలు బతుకమ్మలు, బోనాలతో తరలివచ్చి డప్పు చప్పుళ్ల మధ్య ఈశ్వర్‌కు ఘన స్వాగతం పలికారు. బొట్టుపెట్టి మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ మాయమాటలు నమ్మి ఓటేస్తే భవిష్యత్‌లో కష్టాలు తప్పవని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా కుల వృత్తులకు జీవం పోసి ఆదుకున్న ఏకైక సీఎం కేసీఆరేనన్నారు. పదేండ్ల ప్రభుత్వ పనితీరు, అభివృద్ధి, సంక్షేమ ఫలాలు చూసి మూడోసారి బీఆర్‌ఎస్‌కు పట్టం కట్టాలని కోరారు. ఎస్సీ వర్గాల అభ్యున్నతి ధ్యేయంగా అమలు చేస్తున్న 'దళిత బంధు' నిరంతరంగా కొనసాగిస్తామనీ, అధికారం చేపట్టిన వెంటనే ధర్మపురి నియోజక వర్గంలో 20 వేల మందికి పథకం మంజూరు చేస్తామని పేర్కొన్నారు. ముదిరాజ్‌లకు ఉచిత చేప పిల్లలు, రాయితీపై వాహనాలు, పరికరాలు అందించి భరోసా కల్పించామని తెలిపారు. నాడు చేతినిండా పని లేక చాలా మంది చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారనీ, నేడు అట్లాంటి పరిస్థితి లేదన్నారు. ఉరిసిల్లను సిరిగల సిరిసిల్లగా మార్చిన ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానిదేనన్నారు. రైతు సంక్షేమం కోసం భారీ ప్రాజెక్టులు, ఉచిత కరెంట్, పంటల పెట్టుబడి, రైతు బంధు, రైతు బీమా అందించి వ్యవసాయ రంగాన్ని పండుగలా తీర్చిదిద్దామని వివరించారు. మరోసారి కారు గుర్తుకు ఓటేసి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. కాగా నిమ్మపల్లిలో ఇటీవల పాము కాటుతో మృతి చెందిన చొప్పరి నర్సింగం కుటుంబాన్ని ఈశ్వర్ పరామర్శించి ఓదార్చారు. అలాగే బీజేపీ నుంచి అబ్బాపూర్ మాజీ సర్పంచ్ బొడిగె లక్ష్మీనారాయణతో పాటు దాదాపు 200ల మంది బీఆర్‌ఎస్‌లో చేరారు. వీరికి కొప్పుల ఈశ్వర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఇక్కడ జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్, జూలపల్లి జడ్పీటీసీ బొద్దుల లక్ష్మణ్, ధర్మారం ఎంపీపీ ముత్యాల కరుణశ్రీ, మేడారం, పత్తిపాక సింగిల్ విండో చైర్మన్లు ముత్యాల బలరాంరెడ్డి, నోముల వెంకటరెడ్డి, సర్పంచ్ ఈర్ల మల్లేశం, ఎంపీటీసీ సభ్యులు దండె వెంకటేశం, తమ్మడవేని మల్లేశం, ధర్మారం ఏఎంసీ మాజీ చైర్మన్ గుర్రం మోహన్‌రెడ్డి,నాయకులు శాతళ్ల కాంతయ్య, పసునూటి శ్రీనివాస్, గాండ్ల చంద్రయ్య, జంగం సతీశ్, కచ్చు బీరయ్య, గన్ను మహేందర్‌రెడ్డి, నిట్టు కొమురయ్య, గన్ను నర్సింహారెడ్డి, భూమల్ల నరేశ్, గాండ్ల చంద్రమౌళి పాల్గొన్నారు.

# అబద్ధపు హామీలు..ఆపద మొక్కులు



బీఆర్‌ఎస్‌లో చేరుతున్న మహిళకు పార్టీ కండువా కప్పుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్

- కాంగ్రెస్ కుట్రలను తిప్పికొట్టాలి
- బీఆర్‌ఎస్‌ను గెలిపిస్తేనే అభివృద్ధి
- ప్రజలు ఆలోచించి ఓటేయండి
- రామగుండం బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్
- అడ్డగుంటపల్లిలో ప్రజాఆశీర్వాదయాత్ర
- గులాబీ పార్టీలోకి పలువురి చేరిక

గోదావరిఖని, నవంబర్ 15: నాలుగున్నరేండ్లు కనుమరుగైన కాంగ్రెస్ నాయకులు ఎన్నికలు రాగానే అబద్ధపు హామీలు ఇస్తూ ఆపద మొక్కులతో ప్రజల ముందుకు వస్తున్నారని రామగుండం బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్ ధ్వజమెత్తారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటూ ఇలాంటి నాయకుల కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పేదల పాలిట దేవుడిగా నిలిచిన కేసీఆర్ సర్కారును ఆదరించాలని విజ్ఞప్తిచేశారు. బుధవారం 47వ డివిజన్ అడ్డగుంటపల్లిలోని ప్రజా ఆశీర్వాదయాత్ర నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. అనంతరం మాట్లాడుతూ ఉద్యమనేత కేసీఆర్ చావునోట్లో తలపెట్టి రాష్ట్రాన్ని సాధించి..అనంతరం ప్రజల మద్దతుతో గద్దెనెక్కి ప్రజారంజక పాలన అందిస్తున్నారని కొనియాడారు. నన్ను నమ్మించి గెలిపించిన నా రామగుండం ప్రజానీకం ఆరోగ్యం కోసం ఇక్కడ మెడికల్ కళాశాలను ఏర్పాటు చేయించానని చెప్పారు. ఆరోగ్యలక్ష్మి కింద ఆడబిడ్డలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలను కంటికి రెప్పలా కాపాడుతూ ప్రతి ఇంటికి సంక్షేమ పథకంను అందిస్తున్నా సీఎం కేసీఆర్‌కు ప్రజలు అండగా ఉండాలన్నారు. కొత్త మ్యానిఫెస్టోలో గత పథకాల కొనసాగింపుతో పాటు వాటికి మరింత ఆర్థిక లబ్ధిని చేకూర్చుతూ కొత్త పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ఈ ప్రాంతంలో 500 కోట్లతో మెడికల కాలేజీ, 30 కోట్లతో ఐటీ పార్కు, ఇండస్ట్రీయల్ పార్కు, 26 కోట్లతో సీనియర్ సివిల్ జడ్జి కోర్టుల సముదాయం, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, ఆరు దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న పెద్దంపేట, రాయదండి రైతులకు ఖర్చు కమ్మి భూములకు పట్టాలు అందించామన్నారు. దాదాపు 65వేల కుటుంబాలు ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులుగా ఉన్నారన్నారు. ఈనెల 18న రామగుం డంలో రాష్ట్ర మంత్రి కేటీఆర్ రోడ్డు షోలో ప్రజలందరూ పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో నగర మేయర్ అనిల్‌కుమార్, నాయకులు మూల విజయారెడ్డి, జక్కుల తిరుపతి, మేకల సమ్మయ్య, రత్నాకర్, సత్యప్రసాద్, సన్ని, అబ్బాస్, శ్రావణ్, స్వప్న తదితరులు ఉన్నారు.



అడ్డగుంటపల్లిలో ప్రజా ఆశీర్వాదయాత్రకు హాజరైన ప్రజలు



సుల్తానాబాద్‌రూరల్ : కాట్నపల్లిలో పెద్దపల్లి బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డికి గొర్రెపిల్లలను బహూకరిస్తున్న యాదవులు

# బీఆర్‌ఎస్‌తో ఇంటింటికీ సంక్షేమం

- సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి
- కాంగ్రెస్ పాలనలో చేసిందేమీ లేదు
- కారు గుర్తుకు ఓటేసి ఆశీర్వదించండి
- పెద్దపల్లి బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి
- సుల్తానాబాద్‌లో ప్రచారం

సుల్తానాబాద్‌రూరల్, నవంబర్ 15: సీఎం కేసీఆర్ హయాంలో ఇంటింటికీ సంక్షేమ ఫలాలు అందాయనిపెద్దపల్లి బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. ఏ రాష్ట్రంలో చేయని అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఒక్క తెలంగాణలోనే ప్రవేశపెట్టిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని కొనియాడారు. కాంగ్రెస్ పాలనలో చేసిన అభివృద్ధి శూన్యమని ఆరోపించారు. ప్రతిపక్షాల కల్లబొల్లి మాటలను నమ్మి మోసపోవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కారు గుర్తుకు ఓటేసి తనను ఆశీర్వదించాలని దాసరి అభ్యర్థించారు. సుల్తానాబాద్ మండలంలోని కాట్నపల్లి, నర్సయ్యపల్లి, బొంతకుంటపల్లి, భూపతిపూర్, ఐతరాజ్‌పల్లి, దుబ్బపల్లి గ్రామాల్లో బుధవారం దాసరి మనోహర్‌రెడ్డి విస్తృతంగా పర్యటించారు. పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటా తిరుగుతూ ఓటు అభ్యర్థించారు. అన్ని గ్రామాల్లో మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికి, బొట్టుపెట్టి ఆశీర్వదించారు. పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కాట్నపల్లిలో 60 మందికి కల్యాణ లక్ష్మి, 224 మందికి ఆసరా పింఛన్లు, 72 మంది సీఎం సహాయ నిధి ద్వారా లబ్ధిపొందారని గుర్తు చేశారు. గ్రామంలో సీసీ రోడ్లకు ₹కోటి, జీపీ పనులకు ₹కోటితో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. కాంగ్రెస్ హయాంలో నర్సయ్యపల్లిలో రోడ్లు బురదమయంగా ఉండి ప్రజలు ఇబ్బందిపడేవారని, కానీ సీఎం కేసీఆర్ హయాంలో రోడ్లను బాగు చేశామన్నారు. గ్రామం లో జీపీ భవనాన్ని నిర్మించామని, ప్రధాన చౌరస్తాలో ఐమాస్ట్ లైట్లు ఏర్పాటు చేశామని, ఎస్సీ కాలనీలో మినీ ఫంక్షన్‌హాల్ నిర్మించామని గుర్తు చేశారు. కేసీఆర్‌ను మూడోసారి సీఎంను చేయాలని కోరారు. అంతకుముందు కాట్నపల్లిలో సర్పంచ్ మోహన్‌రెడ్డి గజామాలతో ఘ నంగా సత్కరించారు. కార్యక్రమాల్లో పెద్దపల్లి బీఆర్‌ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి సర్దార్ రవీందర్‌సింగ్, ఆర్‌బీఎస్ జిల్లా కోఆర్డినేటర్ పాల రామారావు, పొన్నమనేని బాలాజీరావు, ఆర్‌బీఎస్ జిల్లా డైరెక్టర్ కాసర్ల అనంతరెడ్డి, ఏఎంసీ చైర్మన్ బుర్ర మౌనికాశ్రీనివాస్‌గౌడ్, విండో చైర్మన్ జూపల్లి సందీప్‌రావు, రైస్ మిల్లర సం ఘం జిల్లా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, సర్పంచు లు మోరపల్లి మోహన్‌రెడ్డి, సుంక లావణ్యావెంకట్, ఇరుగురాళ్ల అనితాతిరుపతి, గుజ్జెట్టి దేవమ్మవెంకన్న, కల్వల శ్రావణ్‌కుమార్, కోయ్యడ స్వప్నాఅరుణ్‌కుమార్, వీరగోని సుజాతారమేశ్‌గౌడ్, ఎంపీటీసీ అనితాఅంజ య్య, ఎర్రం విజయారమణరెడ్డి, ఆర్‌బీఎస్ మండలాధ్యక్షుడు రాజమల్లయ్య, బీఆర్‌ఎస్ నాయకులు పడాల అజయ్‌గౌడ్, తాళ్లపల్లి మనోజ్‌గౌడ్, జూపల్లి రాజేశ్వర్‌రావు, ఎల్లయ్య, గుడుగుల సతీశ్, ఆసరి రాజయ్య, గరిగంటి కుమార్‌బాబు, శ్రీనివాస్‌రెడ్డి, దీకొండ భూమేశ్ కుమార్, మైలారం నారాయణ, కోటరాం రెడ్డి, పోచంపల్లి మల్లయ్య, మధుసూదన్ రెడ్డి, దీకొండ శ్రీనివాస్, రాజయ్య, మహేందర్, రమణారెడ్డి, కలవల తిరుపతి లావణ్య, కరుణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.



గోదావరిఖని : బీఆర్‌ఎస్ ఆఫీసులో మాట్లాడుతున్న ఎంఐఎం నాయకులు

# బీఆర్‌ఎస్‌కు ఎంఐఎం మద్దతు

- టీఎమ్మార్పీఎస్ బాసట

గోదావరిఖని, నవంబర్ 15: అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థులకు ఎంఐఎం, టీఎమ్మార్పీఎస్ బేషరతుగా మద్దతు ప్రకటించారు. కారు గుర్తుకు ఓటేస్తామని చెప్పారు. బుధవారం ఖనిలోని బీఆర్‌ఎస్ ఆఫీసులో స్థానిక నాయకులు విలేకరులతో మాట్లాడారు. రామగుండం నుంచి బీఆర్‌ఎస్ తరుపున బరిలోకి దిగిన కోరుకంటి చందర్‌కు బాసటగా నిలుస్తామని పేర్కొన్నారు. ఆయన గెలుపునకు తమవంతు కృషి చేస్తామని, ఊరూరా ప్రచారం చేస్తామన్నారు. సీఎం కేసీఆర్ మైనార్టీ, మాదిగల అభ్యున్నతికి చేసిన కృషిని గుర్తించే బీఆర్‌ఎస్ విజయానికి దోహదం చేస్తామని స్పష్టం చేశారు. మైనార్టీలు, మాదిగలు కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. సమావేశంలో ఎంఐఎం నాయకులు షేక్ నసీరుద్దీన్, షేక్ ఖలీద్ పాషా, ఎండీ యాసీన్, ఎస్కే అల్తాఫ్ టీఎమార్పీఎస్ నాయకులు యాసర్ల తిమోతి, మాచర్ల శ్రీనివాస్, మేడి ప్రవీణ్, సుందిళ్ల రేణుక, ప్రేమ్‌కుమార్, రమేశ్, మధు, ఉప్పులేటి దయాకర్, వెంకటేశ్, విష్ణువర్ధన్, చంద్రయ్య పాల్గొన్నారు.